తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : దత్తం నారాయణ
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
20 జులై 2025
సంపుటి : 2
సంచిక : 340
పేజీలు : 8
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



# హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేశ్ కుమార్ ప్రమాణం

మిగతా 2లో

## రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
## సిఎం రేవంత్ తదితరుల హాజరు

హైదరాబాద్,(**తరంగాలు**)
తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు.




## బిఆర్ఎస్ నుంచి రావడానికి
# అనేక కారణాలు

### హుజూరాబాద్ కార్యకర్తలతో ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు

- హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా
- పదవుల కోసం ఏనాడూ పార్టీ మారలేదు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అనేకులు కుట్ర
- కొందరు కడుపులో కత్తులు పెట్టుకుని మాట్లాడుతారు
- ఇకనుంచి స్టేట్ ఫైట్..నో స్ట్రీట్ ఫైట్

2లో



హైదరాబాద్,(**తరంగాలు**)
హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా అని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు చేశామన్నారు. కొందరు సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని

## అపోలోలో హైకోర్టు న్యాయమూర్తికి సిఎం పరామర్శ

హైదరాబాద్,(**తరంగాలు**)
జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హైకోర్టు న్యాయమూర్తి సీవీ భాస్కర్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.



## ఫోన్ ట్యాపింగ్ కేసు
### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు




వివరాలు 2లో

## మద్యం కేసులో సిట్ విచారణకు మిథున్ రెడ్డి



2లో

తనను అరెస్ట్ చేసి ఆనదించాలన్నదే వారి అభిమతం
ఈ కేసుల న్యాయస్థానంలో నిలువదని వ్యాఖ్య

## మామునూరు ఎయిర్‌పోర్టుకు
# సహకరించిన కెసిఆర్

- వేగంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు
- ఉపనుల పరిశీలనకు వస్తున్న మంత్రి అశ్విని వైష్ణవ్
- యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిసి పొడిగింపునకు ఆమోదం
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రికిషన్ రెడ్డి

మిగతా 2లో

హైదరాబాద్,(**తరంగాలు**)వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది. కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్లు నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా



కార్యాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ కూడా రూ. 200

## కేసీఆర్ ది ఫాం హౌజ్ పరిపాలన

- రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన
- రెండు రాష్ట్రాల సిఎంలు మాట్లాడుకోవద్దా
- కెటిఆర్,హరీష్ రావుల తీరుపై జగ్గారెడ్డి ఫైర్



2లో

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
ఆదివారం 20-7 -2025

## ఏపీలో కక్షపూరిత రాజకీయాలు

న్యూఢిల్లీ,జూలై19: ఏపీలో మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు.. రాజకీయ ఒత్తిడితోనే తనపై కేసు పెట్టారని వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డి తెలిపారు. మద్యం కేసులో తన పాత్రపై ఆధారాలు ఉంటే చూపించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీలో ముఖ్యమైన నాయకులను జైల్లో పెట్టడమే టార్గెట్‌గా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఇదే సమయంలో సిట్ విచారణకు తాను హాజరు అవుతున్నట్టు మిథున్ రెడ్డి చెప్పారు. ఈ క్రమంలోనే మిథున్ రెడ్డి ఢిల్లీ నుంచి విజయవాడకు బయలు దేరేముందు మీడియాతో మాట్లాడారు. ఏపీలో కక్షపూరిత రాజకీయాలు జరుగుతున్నాయని, మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు. ఈ కేసులో ఎలాంటి సీజర్లు లేవు, సాక్ష్యాలు లేవని అందుకే కేసులకు భయపడే ప్రసక్తి లేదన్నారు. భయపడే వ్యక్తిని అయితే రాజకీయాల్లోనే ఉండను. వీటన్నిటిని ధైర్యంగా ఎదుర్కొంటాను. ఈ కేసుల నుంచి బయటపడతాను. నా పాత్రపై ఆధారాలు ఉంటే చూపించండి. నా ఫోన్లు మీకు ఇస్తా.. దర్యాప్తునకు సహకరిస్తాను. సిట్ వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. రాజకీయ ఒత్తిడితోనే నాపై కేసు పెట్టారు. ముందుగానే ఒక వ్యక్తిని జైల్లో వేయాలని నిర్ణయించుకుని.. ఆ తర్వాత దాని చుట్టూ కథ అల్లుతున్నారని మండుపడ్డారు. తమకు అనుకూలంగా ఉన్న వారిని నయానో.. భయానో ఒప్పించి స్టేట్‌మెంట్లు తీసుకుంటున్నారు.

## మద్యం కేసులో సిట్ విచారణకు మిథున్ రెడ్డి

విజయవాడ,జూలై19 ఏపీ మద్యం కుంభకోణం కేసులో భాగంగా వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి విజయవాడలో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. ఢిల్లీ నుంచి విజయవాడ చేరుకున్న ఆయన శనివారం నేరుగా సిట్ కార్యాలయానికి చేరుకున్నారు. ఆయన ఈ కేసులో ఏ4గా ఉన్నారు. ఇప్పటికే మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. శుక్రవారం సుప్రీంకోర్టు కూడా ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చింది. మిథున్‌రెడ్డి రాక నేపథ్యంలో సిట్ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు- చేశారు. వాహనాల రాకపోకలను పోలీసులు నియంత్రించారు. మిథున్‌రెడ్డి ఏ క్షణమైనా అరెస్టయ్యే అవకాశం కనిపిస్తోంది. హైకోర్టు, సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టేయడంతో ఆయనపై అరెస్టు వారంట్ జారీ కోసం సిట్ అధికారులు శుక్రవారం విజయవాడ ఏసీబీ కోర్టులో మెమో వేశారు. అయితే హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలకు సంబంధించి పూర్తి వివరాల్ని దానికి అనుబంధంగా సమర్పించాలని ఆదేశిస్తూ న్యాయాధికారి ఆ మెమో రిటర్న్ చేయటంతో.. వాటిని ఆగమేఘాలపై సమర్పించారు. ఇదిలావుంటే లిక్కర్ కేసులో తనను అన్నారు. కావాలనే వారు తనను అప్రతిష్ట చేయాలని చూస్తున్నారని అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు

హైదరాబాద్,జూలై19 ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో విచారణలో భాగంగా మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు అందించారు. నోటీసు అందుకున్న రెండు రోజుల్లో ఉదయం 11 నుండి సాయంత్రం 6 గంటల్లోపు వాగ్మూలం ఇచ్చేందుకు తమ కార్యాలయానికి రావాలని పేర్కొన్నారు. కాగా సిట్ నోటీసులపై ప్రవీణ్ కుమార్ స్పందించలేదు. వాగ్మూలం ఇచ్చేందుకు ఆయన నిరాకరించినట్లు- తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాల్సి వస్తుందనే నిరాకరిస్తున్నట్లు- సమాచారం. అయితే ఈనెల 14 న ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు ఇవ్వగా ఆయన ఇంకా స్పందించలేదు. గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో.. బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఫోన్ ను హ్యాక్ చేస్తుందని, ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడుతుందని కేంద్ర ఎన్నికల సంఘంతో డీజీపీకి ఆయన ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. వాటి ఆధారంగానే ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు ఇచ్చారు.

## ఉరేసుకుని గురుకుల విద్యార్థి ఆత్మహత్య

నిజామాబాద్,జూలై19 ఆర్మూర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం (బైపిసి) చదువుతున్న విద్యార్థి గడ్డం సంతోష్ శనివారం చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. విద్యార్థుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. విద్యార్థి మృతికి కారణాలు తెలియరాలేదని అన్నారు.

## హైకోర్టు సిజెగా జస్టిస్ అపరేశ కుమార్ ప్రమాణం




త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్‌ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు.

2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ- ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

# మామునూరు ఎయిర్‌పోర్టుకు సహకరించిన కెసిఆర్



(మొదటి పేజి (తరువాయి)

కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు- పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయి. జోధ్‌పూర్, కచ్, అహ్మదాబాద్‌కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్‌ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం. ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆ నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాం నుంచి వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక పోరాటాలు జరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. కోచ్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కి ప్రధాని మోదీ భూమి పూజ చేశారని.. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ 60 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పురోగతిని పరిశీలిస్తారని చెప్పారు. రైలు ఇంజన్, కోచ్, వ్యాగన్స్ ఉత్పత్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నామని.. ముందుగా రైలు ఇంజన్ తయారీ చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి అన్నారు. రాదు అనుకున్న పరిశ్రమను మోదీ తెలంగాణకు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వరంగల్‌కు మెగా టెక్స్ టైల్ పార్క్ తీసుకురావడం జరిగిందన్నారు. హైదరాబాద్‌తో పాటు- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాలకులు మాత్రం హైదరాబాద్ చుట్టే ఆలోచన చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు.ం

వరంగల్ విమానాశ్రయానికి భూమి సేకరించి ఇవ్వాలని కేసీఆర్‌కు అనేక లేఖలు రాసినట్లు- తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వరంగల్‌లో ఆధునికమైన కోచ్‌లు తయారు చేసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. సుమారు మూడు వేల మందికి ఉపాధి అవకాశం దొరుకుతుందన్నారు.

ఇక్కడ నివసించే రాజస్థాన్ ప్రజలు రైలు కావాలని కోరుతున్నారని.. రాజస్థాన్‌కు -ట్రైన్ ప్రారంభిస్తున్నామన్నారు.

# బిఆర్ఎస్ నుంచి రావడానికి అనేక కారణాలు





హుజూరాబాద్ భాజపా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌కు నా నిర్ణయాలు మొహమాటం లేకుండా చెప్పాను. గతంలో హుజూరాబాద్ ఉపఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవం గెలిచింది. నేను అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. గతంలో హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో నా ఓటమికి చాలా మంది కుట్రలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని గ్రామాలు లేవు. నేను పోరాటాలు చేస్తే కరీంనగర్ ప్రజలు అండగా ఉండేవారు. హుజూరాబాద్ గడ్డలో ప్రతి గ్రామంలోని వార్డు సభ్యుడిని గెలిపిస్తామని ఈటల తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటానని, వారిని కడుపులో పెట్టుకుని కాపాడు కుంటానని అన్నారు. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. హుజురాబాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామీర్‌పేట్‌లోని ఈటెల రాజేందర్ ఇంటికి శనివారం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి రాజేందర్ మాట్లాడారు. హుజురాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని ఉద్ఘాటించారు. ఇక నుంచి అక్కడ స్టేట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజురాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారని ఉద్ఘాటించారు. తాను అలాగే వారిని కాపాడుకుంటానని మాటిచ్చారు. దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారని ఎంపీ ఈటెల రాజేందర్ గుర్తుచేశారు. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని.. తనకు తెలియని వారు లేరని... బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు. వీరుడు ఎక్కడ భయపడడు. హుజురాబాద్ గడ్డ మీద తన ప్రతి అనుచరుడు ఉంటారని వెల్లడించారు. తన సర్పంచులు, ఎంపీటీసీలు, తన వార్డ్ మెంబర్లు కూడా ఉంటారని తెలిపారు. దేశ ప్రధాని వ్యక్తుల కోసం కాకుండా వ్యవస్థ నిర్మాణం కోసం పని చేస్తున్నారని చెప్పారు. మనమంతా దేశ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని విమర్శించారు. కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారుని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యాలయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుఫాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటదని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళ్లు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఈటెల స్పష్టం చేశారు.

## కేసీఆర్ ది ఫాం హౌజ్ పరిపాలన

హైదరాబాద్,జులై 18 కేసీఆర్ ది ఫాం హౌజ్ పరిపాలన, రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన అని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. బావ బామ్మర్దులది పనికిమాలిన ఏడుపు అంటూ కెఠిఆర్,హరీష్‌రావులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ ప్రజల పట్ల బాధ్యత లేదని విమర్శించారు. 'మీరు ఫాం హౌజ్‌లో పడుకున్నారని, మమ్మల్ని కూడా ఫాం హౌజ్‌లోనే పడుకోమంటారా?' అంటూ జగ్గారెడ్డి దుయ్యబట్టారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులని.. తెలంగాణ హక్కుల కోసమే సీఎం, మంత్రులు ఢిల్లీకి వెళ్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాల అంశాలపై ముఖ్యమంత్రులు కూర్చుని చర్చించడంలో తప్పేముందని అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు కళ్ళు దొబ్బినయా అంటూ మండిపడ్డారు. సెక్రటేరియట్ కట్టడానికే ఒక టర్మ్ అంత వాడుకున్నారంటూ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పాలన సరిగా లేకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు. కేసీఆర్ పర్మినెంట్‌గా ఫాం హౌజ్‌కే పరిమితమయ్యారంటూ వ్యాఖ్యలు చేశారు. పదేండ్లు రాజభోగాలు అనుభవించి పదవి పోయే సరికి షాక్‌లో ఉన్నారంటూ సె-ట్టైర్ విసిరారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం కేసీఆర్ ఎప్పుడైనా ఢిల్లీకి వెళ్ళారా అని ప్రశ్నించారు.

## పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు



హైదరాబాద్,జూలై19 : పదేళ్లూ నేనే సిఎం అని రేవంత్ రెడ్డి అనడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇలా అనడం కాంగ్రెస్‌లో లేదని ఆయన శనివారం ట్వీట్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటె-డ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... 2034 వరకు ఈ పాలమూరు బిడ్డ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటాడని, పాలమూరు గడ్డ నుంచి ప్రభుత్వాన్ని నడిపిస్తాడని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ రేవంత్ వ్యాఖ్యలను తప్పు పట్టారు. రాబోయే పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి ప్రకటించు కోవడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్‌ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరుని అంటూ కామెంట్ రాశారు.

# మరుగుదొడ్ల నిర్మాణ పనులు నిలిపివేయండి

**ఇల్లంద కార్యదర్శి రామారావు కు గ్రామ ప్రముఖులు వినతి**



వర్ధన్నపేట ప్రతినిధి, జులై 19,తరంగాలు: మరుగుదొడ్ల నిర్మాణ పనులు నిలిపివేసి మరొక చోట ఏర్పాటు చేయాలని ఇల్లంద కార్యదర్శి రామారావు కు గ్రామ ప్రముఖులు వినతి పత్రం అందజేశారు.వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శివారు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం పనులను నిలిపివేసి వేరే చోట నిర్మించుకోవాలని గ్రామ ప్రముఖులు కార్యదర్శి రామారావును కోరారు. హనుమాన్ దేవాలయం పక్కన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం అదేవిధంగా ఓపెన్ జిమ్ సెంటర్, ప్రతి ఏటా దసరాకు జమ్మి పూజా జరిగే స్థలంలో పబ్లిక్ టాయిలెట్ నిర్వహించడం వలన గ్రామస్తులకు అసౌకర్యాలు కలుగుతాయని పబ్లిక్ టాయిలెట్ ను మరోచోటకు మార్చుకోవాలని వినతి పత్రంలో గ్రామ ప్రముఖులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పెంచాల కుమారస్వామి, తూల్ల కుమారస్వామి, రాయపూరపు కుమారస్వామి, మాజీ దేవాలయ చైర్మన్ ఏరుగొండ వేణుగోపాల్ రావు, పోలపల్లి సంజీవ, వెంకన్న, అమరావతి రాజు, కొట్టూరి రవి, పిట్టల రాజు, శ్రీపాది నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# యూరియా కొరత డీలర్ల సృష్టి

- **గత సంవత్సరం కన్నా మిన్నగా యూరియా నిలువలు**
- **అధికారులపై మండిపడ్డ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



నర్సంపేట, జులై 19,తరంగాలు :గత సంవత్సరం కన్నా మిన్నగా యూరియా నిలువలు ఉన్నాయని,యూరియా కొరత డీలర్ల సృష్టి అని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.శనివారం నర్సంపేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ, సహకార,రెవెన్యూ శాఖల అధికారులతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యూరియా కొరత రైతులు పడుతున్న ఇబ్బందులపై అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా మిన్నగా యూరియా సరఫరా ఉందని,రైతులు ఆందోళన చెందొద్దని తెలియజేశారు. సహకార సంఘం,వ్యవసాయ శాఖ రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి డీలర్ల నుండి రైతులకు యూరియా,ఎరువులు పంపిణీ జరిగేలా చూడాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మీ పర్యవేక్షణ లోపం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రతిపక్షాలు అల్ప సంతోషంతో రైతులను రెచ్చగొడుతూ పత్రికల్లో ప్రకటన కోసం హడావుడి చేస్తున్నారని అన్నారు.రైతులు కూడా జాగ్రత్తగా ఎరువులను వాడుకోవాలని,అధిక మోతాదులో యూరియాను వినియోగించకుండా తగిన మోతాదులో వాడాలని సూచించారు.

# నానో యూరియా పిచికారీతో అనేక లాభాలు..



పాలేరు ఆర్సీ, 19జులై ( తరంగాలు) : నానో యూరియాతో అనేక లాభాలు ఉన్నాయని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి అన్నారు. శనివారం మండలంలోని పాలేరు గ్రామంలో రైతు యడవల్లి రామిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో వరిలో డ్రోన్ తో నానో యూరియా పిచికారి గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు. సాధారణ యూరియాలో నత్రజని వినియోగ సామర్థ్యం 30 నుండి 40శాతం కాగా నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుండి 85శాతం వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని, నేరుగా మొక్క ఆకులపై పిచికారి చేయడం వల్ల తక్కువ మోతాదులో మొక్కకు అవసరమైన నత్రజనిని అందిస్తుందని, పర్యావరణం కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. నానో యూరియా, నానో డీఏపీలను కొన్ని రకాల పురుగు మందులతో కూడా కలిపి పిచికారీ చేసుకోవచ్చని, ఈ విధంగా చేయడం వల్ల రైతుకి ఖర్చు కూడా ఆదా అవుతుందని, విచక్షణ రహితంగా పురుగుమందులు ఎరువులు వాడకుండా తగినంత మోతాదులో వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు, నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఏఈవో సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

# నాణ్యతకు మారుపేరు హైదరాబాద్ సువర్ణం జువెలర్స్

**వచ్చేసింది మన నల్లగొండకి సువర్ణం జువెలర్స్**





నల్గొండ ఆర్సీ,జూలై 19,తరంగాలు: నల్లగొండ పట్టణంలో సువర్ణం జువెలరీ హైదరాబాద్ షోరూం డైమండ్ ఎగ్జిబిషన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ జూలై 19 ,20 తేదీలలో ఎగ్జిబిషన్ కార్యక్రమం నల్గొండలో కొనసాగుతుంది. ఈ ఎగ్జిబిషన్లో వివిధ రకాల బంగారు ఆభరణాలు ప్రదర్శిస్తున్నారు.అదే విధంగా విక్రయిస్తున్న కస్టమర్లందరూ ఈ ఎగ్జిబిషన్ ని సందర్శించి డైమండ్ ఆభరణాలు చూడవచ్చని మరియు విక్రయించవచ్చని తెలిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతకు మారుపేరు సువర్ణం జువెలర్స్ వారు మన నల్లగొండ కి వచ్చి ఇక్కడ మేకింగ్ చార్జెస్ లేకుండా అమ్మకాలు జరపడం జరుగుతుంది. నాణ్యత గల బంగారు ఆభరణాలు కస్టమర్లు అందరూ సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు. సువర్ణం జువెలర్స్ స్టోర్ మేనేజర్ కంఠాల కార్తీక్ మాట్లాడుతూ హైదరాబాద్ కు చెందిన ప్రముఖ జ్యువెలరీ రిటైలర్ సువర్ణం జువెలరీ మార్ట్ క్యాపిటల్ మార్కెట్లోకి వచ్చి గత ఐదు సంవత్సరాలుగా అమ్మకాలు జరపడం జరుగుతుంది.అదేవిధంగా హైదరాబాద్లో రెండు బ్రాంచ్ లు కూడా అక్కడికి వచ్చి కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సువర్ణం జ్యువెలర్స్ స్టోర్ మేనేజర్ మార్కెటింగ్ మేనేజర్ బొడ్డు సాయికుమార్, అదేవిధంగా సువర్ణ జువెలరీస్ ఉద్యోగులు,కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**బీజేపీ జెండా ఆవిష్కరించిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**




**ఐనవోలు, జులై 19,తరంగాలు** :రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు.శనివారం ఐనవోలు మండలం వనమాల కనపర్తి గ్రామంలో మండల అధ్యక్షులు మాదాసు ప్రణయ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబడిన భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, జాతీయ కౌన్సిల్ మెంబర్ మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారూ మాట్లాడుతూ ఏకాత్మ మానవత వాదాన్ని మరియు అంత్యోదయ విధానాన్ని రూపొందించి, అందరికీ స్వేచ్ఛ సమానత్వం న్యాయం జరగాలని ఉద్దేశంతో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలతో అడుగుజాడలలో మన ప్రియతమ భారత ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు వేరే విధంగా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి బిజెపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.ద

ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు బండి సాంబయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, జిల్లా నాయకులు మహేష్ గౌడ్, నరసింహా, పులి సాగర్, మండల ప్రధాన కార్యదర్శి మద్ది రవితేజ, పొన్నాల రాజు, మండల ఉపాధ్యక్షులు నరికే రాజేషు, శక్తి కేంద్ర ఇన్చార్జి రాజేష్ గౌడ్, బూత్ అధ్యక్షులు శ్రీకాంత్ , నిఖిల్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు కిరణ్, ప్రభాకర్, రాజేష్, అభిషేక్, సతీష్, నగేష్, రాజు, సాగర్, శివ, రాము, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 90 ఏళ్లుగా తెలంగాణ జిల్లాల క్రికెట్ కు అన్యాయం

**టి సి జె ఎ సి అడ్వైజర్ పాయిరాల శరత్ యాదవ్**






మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం,జులై.19,(తరంగాలు)తెలంగాణ క్రికెట్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న జనరల్ బాడీ మీటింగ్ ని అడ్డుకోవడానికి ప్రయత్నించడం జరిగింది, గత 90 ఏళ్లుగా తెలంగాణ జిల్లాల క్రికెట్ కి అన్యాయం జరుగుతున్న సందర్భంగా జిల్లా క్రికెట్ కి న్యాయం చేయాలని గ్రామీణ క్రీడాకారులను గుర్తించి తగిన అవకాశాలు ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ అలాగే హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలకు 209 క్లబ్లు ఉండగా తెలంగాణ ఉమ్మడి 8 జిల్లా లకు కేవలం 8 క్లబ్బులు మాత్రమే అప్లికేషన్ ఇవ్వడం జరిగింది, దాన్ని ఖండిస్తూ తెలంగాణ జిల్లాలకు 300 క్రికెట్ క్లబ్బులు అఫిలియేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ స్టేడియం ని ముట్టడించడం జరిగింది, ఇప్పటికైనా స్పోర్ట్స్ మినిస్టర్ స్పందించి తెలంగాణ గ్రామీణ క్రీడకరులకు న్యాయం చేయాలని లేని పక్షాలు బీసీసీఐకి చెప్పి తెలంగాణ కి సపరేట్ అసోసియేషన్ కి సహకరించగలరని టి సి జె ఎ సి అడ్వయిజర్ పాయిరాల శరత్ యాదవ్ రాజీ విజ్జి ట్రోఫీ ప్లేయర్ మాజీ హెచ్ సి ఏ ప్లేయర్

కాకతీయ యూనివర్సిటీ మాజీ కెప్టెన్ మాట్లాడారు ఇట్టి కార్యక్రమం లో తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ మాజీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి టి సి జె ఎ సి జిమ్మి బాబు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ టీవీ కెమెరాల సహాయంతో చైన్ స్నాచింగ్ నేరస్తుల పట్టివేత



మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం, జులై.19,(తరంగాలు)సీసీ టీవీ కెమెరాల సహాయంతో చైన్ స్నాచింగ్ నేరస్తులను పట్టుకోవడం జరిగిందని డిఎస్పి తిరుపతిరావు, అన్నారు.కేసముద్రం మండలంలో పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూతేది 18.07.2025 కల్వల గ్రామ శివారులో బొడ్డు వెంకటమ్మ (65),భర్త: (లేట్) వెంకటయ్య,అను వృద్ధ మహిళ తన చేను వద్ద రోడ్డు పక్కన పని చేసుకుంటుండగా సదరు మహిళా దగ్గరికి ఇద్దరు వ్యక్తులు బ్లూ కలర్ స్కూటీ పై కల్వలనుండిమహబూబాబాద్ వైపుగా వెళ్తూ వృద్ధమహిళ ఒంటరిగా ఉండడం గమనించి తనపై దౌర్జన్యం చేస్తూ తన మెడలోని బంగారు గొట్టాల గొలుసుని తెంచుకునిబండిమీదపారిపోయారని సమాచారం రాగ కేసముద్రం పోలీస్ వెళ్లి అక్కడ అట్టి నేరస్తలానికి చుట్టు పక్కల సీసీటీవీ కెమెరా పెట్టుకోగా అట్టి బ్లూ కలర్ స్కూటీ ని, నేరస్తులని కెమెరా సహాయంతో గుర్తించడం జరిగింది. వారి పైన నిఘా పెట్టి, ఇట్టి కేసును చేదించే క్రమంలో బాగంగా 5 టీం లుగా విడిపోయే మహబూబాబాద్, నెల్లికుదుర్, గూడూర్ వైపుగా నిఘా పెట్టి గాలిస్తుండగా శనివారం ఉదయం సుమారు 12:00 గంటల సమయంలో ఇనుగుర్తి కోరుకొండపల్లి రోడ్ దగ్గర సదరు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి దొంగసొత్తు, స్కై బ్లూ కలర్ స్కూటీ, రెండు సెల్ ఫోన్ లను స్వాదీనం చేసుకోవడం జరిగింది.ఇట్టి కేసును చేదించే క్రమంలో మొత్తం పర్యవేక్షించేటటువంటి మహబూబాబాద్ డిఎస్పీ ఎన్. తిరుపతి రావు అలాగే కీలకపాత్ర పోషించినటువంటి రూరల్ సీఐ పి. సర్వయ్య, సిసిఎస్ సిఐ హతిరం, కేసముద్రం ఎస్సై జీ. మురళీధర్ రాజ్,నెల్లికుదురు ఎస్సై సీహెచ్. రమేష్ బాబు ని సిసిఎస్ ఎస్సై తాహెర్ బాబా, క ాం ి ణ ా క ాం ్, న ేం ష్ , పోలీస్,సిబ్బందిలనుమహబూబాబాద్ ఎస్పీ రామ్ నాద్ కేకన్, అభినందించడం జరిగింది.

# బాధిత కుటుంబానికి మార్కెట్ చైర్మన్ చేయూత



మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం, జులై. 19, ( తరంగాలు) కల్వల గ్రామానికి చెందిన ఆరేపు వెంకటమ్మ భర్త కనకయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించడం జరిగింది.వారి యొక్క కుటుంబానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరమాండ్ల ఎల్ల గౌడ్,పెదగాని రవి, మేక వెంకన్న,దాసరి వీరస్వామి,వేల్పుల యాకయ్య,జల్లే వెంకటయ్య,ఆరేపు వీరయ్య,పారానంది శ్రీను,జల్లే పుల్లయ్య,యూత్ సభ్యులు ఆరేపు అనూఫ్,ఆరేపు ప్రవీణ్, జల్లె భాష తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు రాలేదు.

## అప్పులు చేసి మరి ఇల్లు కట్టుకుంటున్న దాతలు సాయం చేయండి.



జూలై.18. తరంగాలు ప్రతినిధి కల్వకుర్తి నియోజకవర్గం లోని ఎల్లికల్ తండకు చెందిన కిరి వైఫ్ ఆఫ్ గుండియా నాయక్. వయసు 45 సంవత్సరాలు భర్త గుండియా నాయక్ చనిపోవడం జరిగింది.ఇద్దరు పిల్లలు కూతురు పెళ్లి చేయాలి.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుంది తనకు కూడా ఇందిరమ్మ ఇల్లుకట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు వస్తాయి అన్న ఆశతో కానీ అప్పులు చేసి మరి ఇల్లు కట్టుకోవడం జరుగుతుందని తన అమ్మాయి పెళ్లి చేయడం కోసం పెట్టుకున్న డబ్బులు ఇల్లు కట్టుకోవడానికి ఉపయోగించుకోవడం జరిగిందని అయినా ఇంటి పైకప్పు వేయలేదని ఇంద్రమ్మ పథకంలో ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయలు నిరుపేదరాలు అయిన తనకు ప్రభుత్వం ఇచ్చే విధంగా చూడాలని తన భర్త చనిపోయాడని తను నాలుగు ఇండ్లలో పని చేసుకుంటూ కుటుంబాన్నిపోషించుకుంటున్నానని నిరుపేదరాలు అయినా తనకు మాత్రం ఇంద్రమ్మ ఇల్లు సాంక్షన్ కాలేదనిఇందిరమ్మఇండ్లుకట్టుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇస్తుంది. అని ఎదురు తమకు మాత్రం ఇవ్వలేదని తన పిల్ల పెళ్లి కోసం దాచుకున్న డబ్బులతోఇల్లుకట్టుకుంటున్నానని దయచేసి ప్రభుత్వ పరంగా అయినా లేక దాతలు ఆయన తమకు సహాయం చేయాలని తమ ఇంటి పైకప్పు.బాత్రూం పని చేయించుకుంటానని దండం పెట్టి మీడియా మిత్రులను కోరిన ఎల్లికల్ తండకు చెందిన సభావాత్ కిరి వైఫ్ ఆఫ్ సభావాత్ గుండియా.

# విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహణ




మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం,జులై 19, (తరంగాలు) జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలోకేసముద్రం మండలంలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం మహబూబాబాద్ అడిషనల్ జే ఎఫ్ సి ఎం ఏ. కృష్ణ తేజ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కళాశాల నందు సుమారు 150 మంది పిల్లలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగారాగింగ్,గంజాయి,డ్రగ్స్ ఆల్కహాల్ వంటి దురాలవాట్లు చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు.చదువుపై శ్రద్ధ చూపాలని,షీ టీమ్స్, డయల్ 100, బాల్యవివాహాలు మొదలగు అంశాలపై అవగాహన సదస్సు కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎండి అజీమ్, గురుకులం ప్రిన్సిపాల్ కే.హర్షిత ఎస్సై మురళీధర్ రాజు, సెకండ్ ఎస్సై కేసముద్రం నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల షాపుల తనిఖీ.!

## రైతులకు ఎరువుల కొరత ఉండొద్దు - ఏవో వెంకన్న.





మహబూబాబాద్,ప్రతినిధి,కేసముద్రం, జులై. 19, (తరంగాలు)శనివారం కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న కేసముద్రం మండలంలోని పలు ఎరువుల దుకాణాలు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సెంటర్ లను తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వెంకన్న, మాట్లాడుతూ ప్రతి ఎరువుల డీలరు యూరియా ఇతర ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారా మాత్రమే విక్రయించాలని,స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్ గోదాం బ్యాలెన్స్,ఈ పాస్ బ్యాలెన్స్ సమానంగా ఉండేటట్లు ప్రతిరోజు చూసుకోవాలని సూచించారు.స్టాక్ బోర్డులు, ఇన్వైస్లు,ఓ ఫామ్సు ప్రాపర్ గా మెయింటైన్ చేయాలని సూచించారు.ఎవరైనా డీలరు ఎరువుల కొరత సృష్టించిన,అధిక ధరలకు విక్రయించిన ,ఎరువులు నియంత్రణ చట్టం 1985 ప్రకారం, నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేసముద్రం మండలంలో,ప్రైవేటు ఎరువుల దుకాణాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద యూరియా 323 మెట్రిక్ టన్నులు,డిఏపి 53 మెట్రిక్ టన్నులు,పోటాష్ 44 మెట్రిక్ టన్నులు, సూపర్ 115 మెట్రిక్ టన్నులు,కాంప్లెక్స్ ఎరువులు 534 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నది కావున రైతు సోదరులు ఎటువంటి అధైర్యపడవద్దని అన్నారు. ఎరువులు కావలసిన రైతులు ఆధార్ కార్డు తీసుకువెళ్లి యూరియా ఇతర ఎరువులను పొందాలనిఅన్నారు.ప్రస్తుతము పత్తి మొక్కజొన్న పంట 25 నుంచి 30 రోజుల వయసులో ఉన్నందున పంటలలో మోతాదుకు మించి యూరియా వాడినట్లయితే రసం పీల్చే పురుగుల బెడద, కలుపు బెడద ఎక్కువై పంటకు నష్టం జరిగే అవకాశం ఉన్నందున యూరియా ఇతర కాంప్లెక్స్ ఎరువులను మొక్కకు కావలసిన మోతాదులోనేఅంది యాలనిసూచించారు.అదేవిధంగా కేసముద్రం రైతులకు నానో యూరియా మీద అవగాహన కల్పించడం జరిగింది.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం

## ఆయిల్ పామ్ రైతు ను అభినందించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ %డ% అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో




మహబూబాబాద్, ప్రతినిధి, జులై.19, ( తరంగాలు) సాంప్రదాయ పంటలకు భిన్నంగా, మహబూబాబాద్ జిల్లా సిరోల్ మండలం గ్రామానికి చెందిన ప్రతాపని పుల్లయ్య తనుకున్న మొత్తం పది ఎకరాలు వ్యవసాయ భూమి లో 8 ఎకరాల విస్తీర్ణంలో పామ్ ఆయిల్ పంట సాగు చేసి రికార్డ్ స్థాయిలో మూడున్నర సంవత్సరాల్లోనే ఒక ఎకరానికి ఏడు టన్నులు చొప్పున మొత్తం 56 (యాభై ఆరు) టన్నులు దిగుబడి సాధించి, శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ద్వారా రూ.8 (ఎనిమిది ) లక్షలు చెక్ పొందినారు. సదరు రైతును అభినందిస్తూ, జిల్లాలో నీటి వసతి కలిగిన ప్రతి రైతు కూడా ఆయిల్ పామ్ పంట వైపు మొగ్గు చూపే విధం గా సకల చర్యలు చేపట్టాలని ఆయిల్ ఫెడ్, ఉద్యాన %డ% పట్టు మరియు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలి.మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు %-%ప్రత్యామ్నాయ పంటల సాగు
గడప గడపకు ఆయిల్ పామ్ సాగు ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం నెలనెలా స్థిరమైన ఆదాయం ఆయిల్ పామ్ తోనే సాధ్యం.ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖఅది. కారి జినుగు.మరియన్న, జిల్లా వ్యవసాయ అధికారి అజ్మీరా.శ్రీనివాస్ రావు, రైతులు, సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తన ఇంటికలను సాకారం చేసిన ఉప్పల వెంకటేష్ కల్వకుర్తి ఎమ్మెల్యేగా చూడాలి. కేతావత్ రూప్ సింగ్.



జులై 19 తరంగాలు ప్రతినిధి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం కోరిక కుండా తండా కి రూప్ సింగ్ సన్నాఫ్ చంద్యా చెందిన గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణం అసంపూర్తి ఇండ్ల నిర్మాణం లో భాగంగా ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన కేతావత్ రూప్ సింగ్ ఇంటి ఫినిషింగ్ కోసం సిమెంట్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మాజీచైర్మన్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పిటిసి వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇప్పించడం జరిగింది.నిరుపేద రూప్ సింగ్ మాట్లాడుతూ అధికారంలో లేకున్నా ఎంతోమంది నిరుపేదలకు సహాయం చేస్తున్న గొప్ప వ్యక్తి ఉప్పల వెంకటేష్ అని అలాంటి వ్యక్తి కల్వకుర్తి ఎమ్మెల్యేగా ఉంటే మరెన్నో సేవలు చేస్తాడని కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని తన ఇంటి నిర్మాణం కోసం సహాయం చేసిన ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలుతెలిపారు.ఈకార్యక్రమంలోఉప సర్పంచ్ రవీందర్. నరేష్.మల్లేష .తదితరులు పాల్గొన్నారు

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు

- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్
- అన్ని పథకాలు మహిళల పేరునే
- వైరా నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి,ఎమ్మెల్యే



ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై19(తరంగాలు) ఖమ్మం : మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు.ఎమ్మెల్యే,అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తో కలిసి,వైరా మార్కెట్ యార్డ్ లో శనివారం నిర్వహించిన వైరా నియోజకవర్గ ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ,ప్రభుత్వం అన్ని పథకాలు మహిళల పేరునే అమలు చేస్తున్నదని తెలిపారు.మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరంట్,వడ్డీ లేని రుణాలు,రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం,రైతు రుణమాఫీ,రైతు భీమా,రైతు భరోసా,రాజీవ్ ఆరోగ్య శ్రీ తో 10 లక్షల వరకు ఉచిత వైద్యం లాంటి ఎన్ని కార్యక్రమాలు చేపట్టామన్నారు.వైరా నియోజకవర్గంలో 200 కోట్లతో సిమెంట్ రోడ్డులు నిర్మించామన్నారు.రాజీవ్ కెనాల్ ద్వారా సాగునీరు అందిస్తున్నామన్నారు.రూ.125 కోట్లతో యంగ్ ఇండియా స్కూళ్ళు, వంద పడకల ఆసుపత్రి లాంటి అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు అందజేస్తామన్నారు.వైరా నియోజకవర్గ పరిధిలో మహిళల ఆర్థికాభివృద్ధి కి 15 స్త్రీ టీ సెంటర్లు,షీరాక్స్ సెంటర్లు 3,ఆర్టీసీ అద్దె బస్సులు 5,వివిధ రకాల యూనిట్ లు మహిళా సంఘాలకు అందజేశామన్నారు.వైరా నియోజకవర్గ పరిధిలో 702 మహిళా సంఘాలకు 77.05 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.4.83 కోట్ల 26 వేల రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేశామన్నారు.ప్రమాద భీమా క్రింద 60 లక్షలు,42 లక్షల లోన్ భీమా మంజూరు చేశామన్నారు.నియోజకవర్గ పరిధిలో కొత్తగా 3855 రేషన్ కార్డులు జారీచేసినట్లు,10882 మంది సభ్యులను కొత్తగా చేర్చడం జరిగినట్లు తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ,ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.ఏప్రిల్,2024 నుండి సెప్టెంబర్,2024 వరకు వైరా నియోజకవర్గ పరిధిలోని 3796 సంఘాలకు 37960 మంది సభ్యులకు 4.24 కోట్లు వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నారు.మహిళా క్యాంటీన్ లు,స్త్రీ టీలు మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు,ఇసుక రీచ్ ల నిర్వహణ,షీరాక్స్ కేంద్రాలు,యూనిఫామ్ స్టిచ్చింగ్,కామన్ సర్వీస్ సెంటర్లు,అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల అభివృద్ధి పనులతో ఆర్థికంగా నిలద్రొక్కుకొని,అంచెలంచెలుగా ఎదిగేటట్లు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు.కొత్త రేషన్ కార్డుల క్రింద జిల్లా వ్యాప్తంగా 19690 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు,కొత్తగా 62428 మంది కుటుంబ సభ్యులను రేషన్ కార్డుల నందు నమోదు చేసినట్లు అదనపు కలెక్టర్ అన్నారు.కార్యక్రమంలో వడ్డీ లేని రుణాలు,లోన్ భీమా,ప్రమాద భీమా,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,రాష్ట్ర హస్తకళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ,డిఆర్డీవో సన్యాసయ్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత,డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు,అదనపు డిఆర్డీవో జయశ్రీ,వైరా మునిసిపల్ కమీషనర్ వేణు,నియోజకవర్గ తహసీల్దార్ లు,ఎంపిడివో లు,ప్రజాప్రతినిధులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత మినరల్ వాటర్ కేంద్రం ప్రారంభం

**ఐక్యత ఫౌండేషన్ సహకారంతో గానుగట్టు తండాలో ఏర్పాటు**



కల్వకుర్తి.జూలై 19 తరంగాలు ప్రతినిధి:కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలోని గానుగట్టు తండాలో నిరుపేద ప్రజల కోసం ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఉచిత తాగునీటి శుద్ధి కేంద్రం మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ఆదివారం అనగా నేడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం జరుగుతుంది. కావున ఉదయం 10 గంటలకు వెల్దండ మండలం గానుగట్టు తండా రావాలని ఇట్టి కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు.కార్యకర్తలు,అభిమానులు శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరూ తప్పక పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి.ఓ.ఓ. సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి కోరడం జరిగింది.

# జర్నలిస్టు వెంపట నాయుడు కు పదివేల ఆర్థిక సహాయం

**టి యు డబ్ల్యూ జే టిజేఎఫ్ చేయూత**



ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై 19(తరంగాలు) ఖమ్మం:
రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన జర్నలిస్ట్ వెంపటి నాయుడుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ,ప్రధాన కార్యదర్శి చిర్రా రవిలతో కూడిన జర్నలిస్టుల బృందం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.గత కొన్ని రోజులు క్రితం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించి కుటుంబ సమేతంగా తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మన జ్యోతి,వి ఎన్ బి న్యూస్ ఛానల్ ఖమ్మం ప్రతినిధి వెంపటి నాయుడు తోపాటు అతని కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలు అయ్యాయి.విషయం తెలుసుకున్న టీయూడబ్ల్యూజే (టి జె ఎఫ్) జిల్లా కమిటీ స్పందించి ఖమ్మంలోని శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న జర్నలిస్టు వెంపటి నాయుడు నివాసానికి వెళ్లి శనివారం పరామర్శించాం .గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ధైర్యంగా ఉండాలని,ఎటువంటి ఇబ్బంది వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ తక్షణ సహాయం కింద పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జర్నలిస్టు వెంపటి నాయుడుకు అందజేశారు.జర్నలిస్టు వెంపటి నాయుడు ను పరామర్శించిన వారిలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శెట్టి రజనీకాంత్,ఉపాధ్యక్షులు టి ఎస్ చక్రవర్తి,వనం నాగయ్య,హరీష్,ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు ,ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యల్లమందల జగదీష్,కర్రిషా అశోక్,ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి,ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వం రావు,సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి,నాయకులు,వుల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్,పానకాలరావు,గుర్రం మనోజ్,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కాంగ్రెస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేట జూలై 19 (తరంగాలు)
చెన్నారావుపేట మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బొక్కల జంపయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగానర్సంపేటశాసనసభ్యులు దొంతిమాధవరెడ్డిఆదేశాల మేరకు బొక్కల జంపయ్య భార్య లక్ష్మి కుమారుడు అనిల్ లకు లింగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నుండి 6500 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేటరమేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ ఉప సర్పంచ్ తప్పేట స్వామి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుపల్లాటిరమేష్, ముదిగొండచంద్రమౌళి,ముదిగొండ బాబు,మైదం సూరయ్య,మైదం నర్సింగం,మైదం అనిల్,తాళ్లపెల్లి స్వామి,ముదిగొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కేంద్రంలో గళమెత్తిన విద్యార్థి లోకం

**జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో విద్యార్థుల భారీ ర్యాలీ**

ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై19(తరంగాలు) ఖమ్మం: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని,ప్రభుత్వ హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించాలనీ ,పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని,ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం నుండి పెవిలియన్ గ్రౌండ్ సమీపంలోని అమరవీరుల స్థూపం వరకు భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు.అమరవీరుల స్థూపం వద్ద జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు మందా సురేష్ అధ్యక్షతన విద్యార్థి సభ నిర్వహించారు.ర్యాలీ,సభలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా జార్జి రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్య ధోరణి కారణంగా తెలంగాణలో విద్యా రంగం సంక్షోభంలో మునిగిపోయిందని వాపోయారు.రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలం గడిచిపోయింది కానీ ప్రభుత్వ విద్యా రంగ సమస్యల పరిష్కారానికి మాత్రం ఒక అడుగు ముందుకు పడలేదని అన్నారు.ప్రభుత్వ పెద్దలు,మంత్రులు తమ పర్యటనలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు కానీ విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను మాత్రం విడుదల చేయడం లేదని దుయ్యబట్టారు.రాష్ట్రంలో గత మూడేండ్ల నుండి సుమారు 8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మె టీ,స్కాలర్షిప్ బకాయిలను ఉన్నాయని అన్నారు.నిధులు విడుదల చేయాలని విద్యార్థి సంఘాలు,తల్లి తల్లిదండ్రులు కోరుతున్న ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తున్నది విమర్శించారు.మరోవైపు ప్రభుత్వ వసతి గృహాలు ప్రమాదకర స్థితిలో నిర్వహిస్తున్నారని తెలిపారు.వర్షాకాలము ప్రారంభమైతే పై పెచ్చులు ఊడి పడే ప్రమాదకర పరిస్థితుల్లో ప్రభుత్వ వసతి గృహాలు ఉన్నాయని,వాటికి సొంత భవనాలు నిర్మించాలనే కనీస ఆలోచన ప్రభుత్వంలో కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని విద్యార్థినులకు స్కూటీ,ల్యాప్ టాప్ వంటి విద్యా ఉపకరణాలు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీల గుమ్మరించి,అధికారం చేపట్టాక దుర్మగరంగా విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు పెంచారని ధ్వజమెత్తారు.మార్పు,ప్రజా పాలన అంటూ ప్రచార ఆర్భాటం చేస్తున్న ప్రభుత్వ పెద్దలు ప్రభుత్వ విద్యా సంస్థలో గతంకంటె మెరుగైన మార్పులు ఎటువంటి మార్పులు జరిగాయో చర్చకి రావాలని సవాల్ చేశారు.ప్రభుత్వ విశ్వ విద్యాలయాలు మొదలుకొని పాఠశాలల వరకు సంక్షోభంలో మునిగిపోతుంటే మంత్రులు,అధికారులు చోద్యం చూస్తున్నారని మండి పడ్డారు.ఖమ్మం జిల్లా జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం ఉండి కూడా ఖమ్మం జిల్లాకు ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ తీసుకురాలేక పోయారని ఎద్దేవా చేశారు.అధికారంలోకి రావడానికి ఎన్నికలలో




కాంగ్రెస్ అనుకూల ప్రచారం చేసిన పార్టీలు,సంస్థలు నేడు విద్యా రంగంలో నెలకొన్న సమస్యల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు తక్షణమే ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు,విద్యారంగ సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని డిమాండ్ చేశారు.విద్యారంగంపై ఎన్నికల వాగ్దానాలలో ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని,విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థి ఐక్య పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల,జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ జిల్లా నాయకులు బి.రాము,జంపన్న,రాకేష్,చరణ్,వికాస్,యాలాద్రి,జగదీష్,వీరబాబు,నర్మదా, మన్విత,ప్రవళిక, ఎస్.కె.సానియా, ఉపేందర్,వీరబాబు,రోహిత్,సాయి,తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపి విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

## పురోగమనానికి శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు సాగుదాం

### ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ పిలుపు

ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై 19(తరంగాలు) ఖమ్మం.అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం రెండవ రోజు రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చే ముందు 100 రోజుల్లో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తానని,సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ,నిరుద్యోగాన్ని రూపుమాపుతానని,నల్లధనాన్ని వెలికి తీస్తానని,బేటి పడావో బేటి బచావో నినాదాలతో స్వచ్ఛభారత్ మేక్ ఇండియా,మేడ్ ఇన్ ఇండియా,నినాదాలతో అధికారంలోకి వచ్చిందని కానీ నేడు ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని అమ్మేసిందని నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని,ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేశారని,అంబానీకి అదానికి దోచిపెడుతున్నారని అన్నారు.రైతు వ్యతిరేక,కార్మిక వ్యతిరేక చట్టాలు తెచ్చి రైతులను కార్మికులను అనేక బాధలకు గురిచేసారని ఆమె అన్నారు.మోడీ మతోన్మాద విధానాలతోటి కులాల మధ్యన,మతాల మధ్యన,విభజన తెచ్చి సమాజ తిరోగమనానికి పాల్పడుతున్నాడని విమర్శించారు.నేటి సమాజం మూఢనమ్మకాలు అశాస్త్రి ఆలోచనలతో ఉన్నదని మహిళలు శాస్త్రీయ ఆలోచనలతో సమాజాన్ని ముందుకు నడిపించాలని దోపిడీ సమాజాన్ని మార్చాలని ఆమె మహిళలకు విజ్ఞప్తి చేశారు.అనేక సంవత్సరాలుగా పురుషాధిక్య సమాజంలో మహిళలు రెండవ తరగతి పౌరులుగా ఉంటూ దోపిడీకి,వెట్టిచాకిరికి,గురవుతున్నారని అన్నారు.ఇంట,బయట,శ్రమ చేసే మహిళలకు సమాజంలో గౌరవం లేదన్నారు.దోపిడి పాలకుల విధానాల వల్ల మహిళలకు రక్షణ లేదన్నారు.ఆదాయం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్యం,పబ్బులు, అసాంఘిక కార్యక్రమాలను,ప్రోత్సహిస్తూ మహిళలపై హింస పెరగడానికి అత్యాచారాలు జరగడానికి కారణం అవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు.నేడు భారతదేశంలో 1000 మంది పురుషులకు 934 మంది మాత్రమే మహిళల రేషియో ఉందని మహిళలు తగ్గుదల వల్ల భవిష్యత్తులో అత్యాచారాలు ,అత్యలు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు .మహిళా సాధికారికకు ప్రభుత్వాలే చట్టాలు చేసి అమలు చేయాలని అన్నారు.రోజురోజుకు ఆంక్షలు వల్ల మహిళల శాతం తగ్గుతుందని ఆడపిల్లలను కంటే కష్టాలు ఉంటాయని పురిటిలోనే చంపేస్తున్న సందర్భాలను నేటి సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి అయినా క్రమంలో కూడా చూస్తున్నాం.వింటున్నాం ఇది మారాలి.దీనికి ప్రతి మహిళ ఇంటి నుండే పోరాటాలను ప్రారంభించాలని అన్నారు.చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనేక వాగ్దానాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని వాగ్దానాలు అన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.మహిళలందరికీ ప్రతి నెల 2500 రూపాయలు హామీని వెంటనే అమలు చేయాలని



అన్నారు.అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని,ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని,ఇళ్ల స్థలాలు లేని వారికి ప్రభుత్వమే ఇల్లు కట్టివ్వాలని అన్నారు.బంగారు తల్లి పేరుతో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు ఆర్థిక సాయం అందిస్తానన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.రద్దు చేసిన గ్యాస్ సబ్సిడీని కొనసాగించాలన్నారు.మద్యం బెల్ట్ షాపులను రద్దు చేయాలన్నారు.అనంతరం మూఢనమ్మకాలు,శాస్త్రీయ ఆలోచన క్లాసును అలవాల నాగేశ్వరావు బోధించారు.భవిష్యత్ కర్తవ్యాలను సంఘం రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి బోధించారు.ఈ క్లాసులకు సంఘం జిల్లా కార్యదర్శి బండి పద్మ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు రమణ,ఆఫీస్ బేరర్స్ ఎండి మెహ్రూనీసాభేగం పి.నాగసులోచన,పి ప్రభావతి,పి సుమతి,శీలం కరుణ కే అమరావతి,జి సునీత,జి రజిత,బెల్లం లక్ష్మి,ఐద్వాజిల్లా,మండల,నాయకురాలు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ఆపేది ఎవరు? అక్రమ ఇసుకఆగేది ఎప్పుడు?

వంగూర్. జులై 19 తరంగాలు ప్రతినిధి
నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండల కేంద్రంలోని జాజాల పోతిరెడ్డిపల్లి శివారు నుండి టిప్పర్ల ద్వారా ట్రాక్టర్ల ద్వారా వందలకొద్దీ అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది.ఈ విషయంపై జాజాల యువ రైతు పరుశురాములు మీడియాతో మాట్లాడుతూ పోతిరెడ్డిపల్లి.జాజాల గ్రామాల నుండి అక్రమంగా అక్రమ ఇసుక వందల టిప్పర్ల ద్వారా ట్రాక్టర్ల ద్వారా రవాణా జరుగుతుందని జిల్లా కలెక్టర్ కి ఎమ్మార్వో కి రైతన్నలు ప్రజలు యువజన సంఘాలు ఫిర్యాదు చేసిన అటువైపు కన్నెత్తి చూసే అధికారి కూడా కరువయ్యాడని రెండు మూడు నెలల నుంచి అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుందని దఫ దఫాలుగా జిల్లా కలెక్టర్ కి ఎమ్మార్వో కి ఫిర్యాదు చేసిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహారం వెనుకం మతలబు ఏంటని మా ప్రాంతానికి చెందిన మా మండలానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని సంతోష పడ్డామని ఈరోజు ముఖ్యమంత్రి రైతన్నలకు బతుకుతెరువు లేకుండా చేయడం నిరంకుశంగా ఉందని ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ. జిల్లా కలెక్టర్. వంగూర్ అధికారులకు పోతిరెడ్డిపల్లి. జాజాల. రైతాంగం మొత్తం భవిష్యత్తు దుందుభి వాగు నదిపై ఉందని ఈ రెండు గ్రామాల ప్రజల జీవనోపాధిపై దెబ్బ పడుతుందని ఉపాధి కోల్పోతారని వలసలు వెళ్లే





పరిస్థితి వస్తుందని దీనిని దృష్టిలో పెట్టుకొని అక్రమ ఇసుక రవాణా ఆపాలని పోతిరెడ్డిపల్లి. జాజాల గ్రామాలకు చెందిన రైతన్నలు. ప్రజలు. యువజన సంఘాల నాయకులు కోరారు

# పాలకుర్తి నియోజకవర్గానికి సాగునీరు విడుదల చేయాలి

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




హైదరాబాద్, జులై19,తరంగాలు :పాలకుర్తి నియోజకవర్గంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగునీటి సమస్యలు ఎదురవుతున్న రైతులకు తక్షణ సాయంగా నీటిని విడుదల చేయాలని కోరుతూ,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి అధ్యక్షతన నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాలకుర్తి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో తక్షణ నీటి విడుదల అత్యవసరమని పేర్కొన్నారు.అదేవిధంగా, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి ని ఎమ్మెల్యే కోరారు. ఈ రిజర్వాయర్ పూర్తయితే నియోజకవర్గంలోని వేలాది ఎకరాల పొలాలకు సాగునీరు అందుబాటులోకి వచ్చి, రైతులకు గొప్ప మద్దతు లభిస్తుందని వెల్లడించారు.ఈ అభ్యర్థనలపై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వెంటనే ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, అవసరమైన నీటి విడుదలపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే చెన్నూరు రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ముఖ్య అధికారులు పాల్గొన్నారు. నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే స్పందనను రైతులు అభినందిస్తున్నారు.

# సెలవు దినాలను పాటించని ప్రైవేట్ విద్యా సంస్థల పైన చర్యలు తీసుకోవాలి

ఆదనపు కలెక్టర్ పిఎన్ శ్రీనివాస్ రెడ్డి కి టీ పి టి ఎఫ్ వినతి పత్రం



ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై19(తరంగాలు) ఖమ్మం: ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ప్రభుత్వ సెలవు దినాలను పాటించాలని,గడిచిన రెండో శనివారం సెలవు దినమైనప్పటికీ,ఉద్దేశపూర్వకంగా ప్రైవేట్ విద్యా సంస్థలు స్కూలు నడిపిన దృశ్య,అట్టి విద్యా సంస్థల పైన గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ పిఎన్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రం ఇచ్చిన తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం (టి పి టి ఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ సెలవు దినాలను పాటించాలని,విద్యాశాఖ నిబంధనలకు లోబడని ప్రవేట్ విద్యా సంస్థ పైన చర్యలు తీసుకోవాలని టిపిటిఎఫ్ నాయకులు అదనపు కలెక్టర్ ని కోరారు.ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొరకొప్పురామారావు,జిల్లా కార్యదర్శి చౌహాన్ చౌదరి,జిల్లా సభ్యులు ఈ.సురేష్,అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఇసుక డంపుల్ మాయం .

## ఇసుక వేలం పాటకు ముందురోజే మాయం

## ఇసుక సీజ్ చేసిన అధికారులకు షాక్.



పాలేరు ఆర్సీ,19 జులై(తరంగాలు ). .
మంగళవారం నాడు తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురం గ్రామ శివారులో అక్రమంగా ఏర్పాటుచేసిన రెండు ఇసుక డంపులను పోలీస్ మరియు రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో సుమారు 30 ట్రిప్పుల ఇసుకను సీజ్ చేయడం జరిగింది. అట్టి ఇసుకను శనివారం రెవెన్యూ ఆధ్వర్యంలో బహిరంగంగా వేలం నిర్వహించవలసి ఉంది. ప్రస్తుతం అట్టి రెండు డంపులలో కలిపి సుమారు 5 ట్రిప్పుల ఇసుక మాత్రమే ఉంది. అట్టి ఇసుకను శుక్రవారం రాత్రి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు మాయం చేశారు.అట్టి ఇసుకను దొంగిలించిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్.

# కాంగ్రెస్ మోసాలను ఎండగడుదాం

**గులాబీ జెండా ఎగరేద్దాం**

**పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**ఉర్రూతలతో కార్యకర్తల సమావేశం..ఫుల్ జోష్ లో బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులు**



ఆత్మకూర్, జులై 19,తరంగాలు :వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు.శనివారం ఆత్మకూర్ మండలం అగ్రంపాడ్ గ్రామ శివారులోని జీఆర్ఎస్ గార్డెన్స్ లో ఆత్మకూరు మరియు దామెర మండలాల ముఖ్యకార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే ఆ పార్టీకి గుణపాఠం చెబుతారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి కార్యకర్త క సైనికుడిలా పని చేయాలని కోరారు.
కాంగ్రెస్కు ఎన్నికల్లో అభ్యర్థులు దొరకడంలేదని, ఇతర పార్టీల నుండి అభ్యర్థుల కోసం వెతుకులాట మొదలు పెట్టారని అన్నారు.పార్టీ మారకుంటే అక్రమ కేసులు పెట్టి భయబ్రా%శీ%తులకు గురుచేస్తుస్తున్నారని మండిపడ్డారు.మీ అక్రమకేసులకు ౕ,బెదిరింపులకు భయపడే వారు ఎవరులేరిక్కడ అని హెచ్చరించారు.
కెసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఇంటింటా వివరించాలని,ఇరువై నెలల పాలన లో కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు.రిజర్వేషన్ల పేరిట బీసీలకు ప్రభుత్వం మోసం చేస్తున్నదనిఅన్నారు.పార్లమెంట్లో కొట్లాడాలి ్ంది పోయి గవర్నర్కు ఆర్డినెన్స్ను పంపి చేతులు దులుపుకొన్నదని మండిపడ్డారు.సీఎం రేవంత్ రెడ్డి కక్షసాధింపు రాజకీయాలు మానుకొని పరిపాలన మీద దృష్టి సారించాలని సూచించ ారు.కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లు రాజకీయాలకు అతీతంగా పరిపాలన కొనసాగించారని గుర్తుచేశారు.కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 20నెలల్లో పథకాల అమలులో విఫలమైందన్నారు.50 సార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి ఏం సాధించారో,
ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలి.రైతులకు కనీసం ఎరువులు అందివ్వలేని చేతగాని ప్రభుత్వం ఇది.వ్యవసాయ రంగాన్ని ఆగంచేసి రైతులను నిండా ముంచింది ఈ ప్రభుత్వం.దేశానికే తలమానికంగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలు చేసి వ్యవసాయానికి సాగునీరు అందివ్వలేదు.రైతుభీమ రాం.. రాం..రైతుబంధు ఎగ్గొట్టే..కల్యాణలక్ష్మి తులం బంగారం ఇవ్వాళే..వరికి పంటకు బోనస్ బోగసే..మహాలక్ష్మి పథకానికి మంగళం..విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వలేదని విమర్శించారు.మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే..అప్పటివరకు కార్యకర్తలు సమన్వయంతో ఉండాలి.మీకు అండగా మీ కష్టసుఖాల్లో నేను ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు,దామెర మండలాల మాజీ ప్రజాప్రతినిధులు,బిఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణపురం పీఎం శ్రీ మోడల్ పాఠశాలలో ఘనంగా గోరింటాకు ఉత్సవం





గణపురం జూలై 19 తరంగాలు:
మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ పాఠశాలలో శనివారం ఘనంగా గోరింటాకు ఉత్సవం కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులు,ఉపాధ్యాయులు సత్య, ధర్మ,శాంతి,అహింస నాలుగు హౌసెస్ గా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన గోరింటాకు ఉత్సవంలో విద్యార్థిని లతోపాటు ఉపాధ్యాయులు పాల్గొని గోరింటాకును తమ చేతులకు అలంకరించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం లో పండుగ వాతావరణం నెలకొంది.

# చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు







గణపురం, జూలై 19 తరంగాలు:
మండలంలోని చెల్పూర్ ఎంజీఎం హైస్కూల్ లో శనివారం తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ బోనాలు పర్వదినాన్ని పురస్కరించుకుని ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు బోనాలకు రంగురంగుల వస్త్రాలతో, పూలతో, వేపాకులు, పసుపు, కుంకుమలతో అలంకరించి పోతరాజుల విన్యాసాలతో డోలు వాయిద్యాలకు అనుగుణంగా నృత్యం చేస్తూ ఊరేగింపుగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ బోనాలు అంటే భోజనం అని అమ్మవారికి నైవేద్యంగా ప్రత్యేక వంటలు చేసి దేవాలయాలకు ఊరేగింపుగా వెళ్లడం తెలంగాణ ప్రజల ముఖ్యమైన ఆచారమని ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా, వర్షాభావ పరిస్థితులు కలిగే విధంగా అమ్మవారిని వేడుకోవడం సాంప్రదాయమని ఈ విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడం ముఖ్య ఉద్యేశ్యం మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ తో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ నేతాజీ పాఠశాలలో ఘనంగా ముందస్తు బోనాల పండుగ

వివిధ వేషాధారణలతో అలరించిన విద్యార్థులు



గణపురం జూలై 19 తరంగాలు:
మండలంలోని బస్వరాజుపల్లి శ్రీ నేతాజీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో మహంకాళి అమ్మవారి బోనాల పండుగను అంగరంగ వైభవంగా శనివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగా జరుపుకునే ప్రత్యేక పండుగని. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో ఈ పండుగను జరుపుకుంటారని, మహిళలు అలంకరించిన బోనాలతో ఆలయానికి వెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారనీ, భక్తిశ్రద్ధలతో పూజిస్తారని అన్నారు.తమ కుటుంబాలను రక్షించమని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకు ంటారని అన్నారు పండుగ సమయంలో ప్రత్యేకంగా డప్పు పాటలు కోలాటాలతో పోతరాజుల నృత్యాలతో ఊరేగింపులు జరుపుతారని ఆయన అన్నారు పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు తల్లిదం డ్రులకు అమ్మవారి దీవెనలు మెండుగా ఉండాలని ఆకాం క్షించారు ఈ ఉత్సవంలో విద్యార్థిని విద్యార్థులు మహంకాళి పోతరా జుల వేషధారణలతో బోనాల పాటలకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ అలరించారు.

# భూపాలపల్లి జిల్లా ట్రస్మా నూతన కమిటీ ఎన్నిక




గణపురం జూలై 19 తరంగాలు:
భూపాలపల్లి జిల్లా ట్రస్మా జిల్లా అధ్యక్షులుగా ఉడత సాంబయ్య యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లాలోని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల నిర్వహణలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ట్రస్మా కమిటీ సమావేశం 2025 కార్యక్రమాన్ని చెల్పూర్ లోని ఎంజీఎంలి హైస్కూల్లిలో శనివారం నిర్వహించారు. అందులో భాగంగా 2025 -26 విద్యా సంవత్సరానికి కొత్త కమిటీని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా ఉడుత సాంబయ్య, యాదవ్ ఉపాధ్యక్షులు ఏ. రమేష్ ,సెక్రటరీ, ఎన్. శ్రీనివాస్ ట్రెజరర్ గ్యాదంగి సతీష్ జాయింట్ సెక్రెటరీ ఎం హరీష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి ఫిరోజ్ ఈసీ మెంబర్లుగా మూర్తి ,జోసెఫ్, శివశంకర్ ,తిరుపతి, లతో పాటు మిగతా కార్యవర్గాన్ని ప్రకటించారు.

తరంగాలు
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper



# మోడీ ఛరిష్మాతోనే బిజెపికి మహర్దశ

- 2047 వరకు మోడీయే ప్రధానిగా ఉండాలి
- బిజెపి ఎంపి నిశికాంత్ దూబే ప్రకటన



న్యూఢిల్లీ,జూలై18 ప్రధాని నరేంద్ర మోడీ చరిష్మాతోనే బిజెపికి ప్రజలు ఓట్లు-వేస్తున్నారని బిజెపి ఎంపి నిశికాంత్ దూబే పేర్కొన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత బిజెపి ముఖ చిత్రం మారిపోయిందని ప్రశంసించారు. వరుసగా మూడు సార్లు లోక్ సభ ఎన్నికలలో, అనేక రాష్ట్రాల్లో మోడీ నేతృత్వంలో బిజెపి పాలన కొనసాగిస్తోందని కొనియాడారు. బిజెపిలో మోడీ లేకుంటే లోక్ సభ ఎన్నికలలో 150 సీట్లు గెలుచుకోవడం కష్టం అని దూబే తన అభిప్రాయం వ్యక్తం చేశారు. బిజెపి లేని రాష్ట్రాలలో కూడా ఈ రోజు పాలన కొనసాగడానికి కారణం మోడీనేనని మెచ్చుకున్నారు. 75 ఏళ్ల తరువాత బిజెపి నేతలు పదవీ విరమణ చేస్తారనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ వ్యాఖ్యలపై నిశికాంత్ స్పందించారు. మోడీ శరీరం సహకరించినంతవరకు, అంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతే.. మోడీ లక్ష్యమని గుర్తు చేశారు. ఆ లక్ష్యం చేరేవరకు మోడీ అవసరం భారత్ కు ఉందన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత పేదల్లో ఎక్కువ మందికి బిజెపిపై నమ్మకం ఏర్పడిందని, తమ పార్టీ నచ్చినవాళ్లు కూడా ఉన్నారని, అందరికీ నచ్చాలని ఏమీ లేదన్నారు. మోడీ లేకపోతే బిజెపి బలంగా ఉండేది కాదని తాను కార్యకర్తగా నమ్ముతున్నానని దూబే కుండబద్దలు కొట్టారు.

## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

### హైదరాబాద్ వాసులకు మంత్ర పొన్నం సూచన



సిద్దిపేట,జూలై19: హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుందని అన్నారు. హైదరాబాద్‌లో వర్షాలపై స్వయంగా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఎక్కడైనా ఇబ్బందుల ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్ వర్క్, ఇతర అధికారులను అప్రమత్తం చేసినట్లు- చెప్పారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 25 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జాప్యం లేకుండా త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## చురుకుగా నైరుతి రుతుపవనాలు

### తెలంగాణలో పలుచోట్ల వర్షాలు

హైదరాబాద్,జూలై19 నైరుతి రుతు పవనాల ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండ్రోజులు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణకేంద్రం సంచాలకురాలు కె.నాగరత్న తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మరో ఐదురోజులపాటు- మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. ఈ ఐదు రోజులు ఎల్లో అలర్ట్, మూడో రోజు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. తెలంగాణలోని వికారాబాద్, రంగారెడ్డి, ములుగు, భద్రాద్రి, జయశంకర్, జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది షెడ్యూల్ కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ ఆశించిన వర్షాలు కురవలేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు వేసి వర్షం కోసం ఎదురుచూశారు. వర్షాలు కురవాలని పూజలు చేశారు. ఎట్టకేలకు వరుణ దేవుడు కరుణించాడు. తెలంగాణలో కుండపోత వానలు కురుస్తున్నాయి. శుక్రవారం అత్యధిక వర్షపాతం నమైదైంది. ఆకాశానికి చిల్లుపడినట్లుగా కుండపోత వానలు కురిశాయి. రోడ్లు కాలువలను తలపించాయి.

లోతట్టు- ప్రాంతాలు జలమయమ య్యాయి. చెరువులు, కుంటలు జలకళను సంతరించుకు ంటున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ గుడ్ న్యూస్ అందించింది. తెలంగాణలో ఇక విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాలు తిరిగి యాక్టివ్ అయినట్లు- తెలిపింది. మరో రుతుపవన ద్రోణి ఏర్పడే అవకాశం ఉందని.. మరో ద్రోణి ఏర్పడితే భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాబోయే నాలుగు రోజుల పాటు- తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురువనున్నట్లు- తెలిపింది.

ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న రుతుపవన ద్రోణి.. దక్షిణ కోస్తా మీదుగా కొనసాగుతున్న ఉపరితల చక్రవహాక ఆవర్తనం.. నేడు తెలంగాణ తీరానికి దగ్గరగా ద్రోణి.. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో నేడు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. భారీ వర్షాలు కురిసే అవకాశం.. ఉండడంతో హైదరాబాదీలు అలెర్ట్ గా ఉండాలని ఐఎండీ సూచన.. జీహెచ్ఎంసీ.. డీఆర్ఎఫ్ తో పాటు- సంబంధిత అధికారులను అలెర్ట్ చేసింది.

# పవర్ లేకపోయేసరికి ఉండలేక పోతున్న కెటిఆర్

## కెటిఆర్‌ను సిరిసిల్లలో తరిమి కొట్టడం ఖాయం- మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ నేత మైనంపల్లి విమర్శలు

హైదరాబాద్,జూలై19(ఆర్ఎన్ఎ): పవర్ లేకపోతే కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు బతకలేక పోతున్నారని కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు దెప్పిపొడిచారు. కేటీఆర్ తన కంటే జూనియర్, బచ్చాగాడని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను సిరిసిల్లాలో చెప్పుతో కొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. కేటీఆర్ తన జీవితంలో ఏనాడూ ముఖ్యమంత్రి కాలేరని విమర్శించారు. శనివారం గాంధీభవన్‌లో మైనంపల్లి హన్మంత రావు మీడియాతో మాట్లాడుతూ కెటిఆర్ తీరుపై మండిపడ్డారు. కేటీఆర్ బాసన్లు తోముకోవాల్సిం దేనని ఎద్దేవా చేశారు. మా జోలికి వస్తే మీ బావపై ఎటాక్ చేస్తామని హెచ్చరించారు.ఏం చేయడానికి భారత రాష్ట్ర సమితి పెట్టారని నిలదీశారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కేటీఆర్ మైండ్ పనిచేయడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే కేటీఆర్, హరీష్‌రావు ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. బావ, బామ్మర్ధుల బట్టలు విప్పుతానని మైనంపల్లి హన్మంతరావు వార్నింగ్ ఇచ్చారు. కేటీఆర్ రెడ్‌బుక్ పెట్టుకొని ఏం చేస్తారని ప్రశ్నించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేటీఆర్ బద్నాం చేశారని విమర్శించారు. సెటిలర్స్‌ను కాపుడుకుంటానని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కి 24 సీట్లు ఇచ్చిన సెటిలర్స్‌పై కేటీఆర్‌కి అంత కోపం ఎందుకని నిలదీశారు. లోకల్, నాన్ లోకల్ అనే ఫీలింగ్ ఎందుకు తెస్తున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో కేటీ-ఆర్ షాడో ముఖ్యమంత్రిగా పనిచేశారని ఆరోపించారు. కేటీ-ఆర్ ది నరం లేని నాలుక అని ఆక్షేపించారు. జర్నలిస్ట్ స్వేచ్ఛ చనిపోవడానికి కారణం కేటీఆర్. ఆయన ప్రవర్తనలో మార్పు లేదు.. ఇప్పటికీ అలాగే మాట్లాడుతున్నాడు. కేటీఆర్ అరాచకాలపై పుస్తకం రాస్తాను. గడపగడపకి నేను రాసే పుస్తకాన్ని ఇచ్చే బాధ్యత నాదే. భార్య, భర్తలను కేటీఆర్ విడదీశాడని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కి లేదు. ఏపీలో వైసీపీ నేతలు భయపడి విదేశాలకు, వేరే రాష్ట్రాలకు పారిపోయారు. మూసీ చుట్టూ ఉన్న అక్రమ ఇళ్లు కూలగొడుతాం.. అడ్డు రావద్దని కేటీ-ఆర్ చెప్పాడు. పైసలు తీసుకొని పదవులు ఇస్తామని బీఆర్ఎస్ నాయకులు మోసం చేశారు.



కేటీ-ఆర్ జైలు ఊచలు లెక్కపెట్టే రోజులు వస్తాయి. హరీష్‌రావు, కేటీ-ఆర్‌లను అరెస్ట్ చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావట్లేదు. కేటీఆర్‌కి ఆయన భాషలో చెబితేనే అర్థం అవుతుంది. కాంగ్రెస్ హై కమాండ్ పిలుపునిస్తే లక్షలాది మంది శ్రేణులు రోడ్లపైకి వస్తారని మైనంపల్లి హన్మంతరావు హెచ్చరించారు.

# అక్రమ సంబంధంతో భర్తను కడతేర్చిన భార్య

### ఢిల్లీలో వెలుగుచూసిన మరో ఘటన

న్యూఢిల్లీ,జూలై19 ఇష్టంలేని పెళ్లిళ్లు, అక్రమ సంబంధాలు, అత్తింటిలో వేధింపులు వంటి కారణాలతో భార్యలు భర్తలను అడ్డు తొలిగించుకుంటున్న ఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి. తాజాగా దిల్లీలో ఇలాంటి హత్యే ఒకటి జరిగింది. మృతుడి కజిన్‌తో కలిసి నిందితురాలు ఈ దారుణానికి ఒడిగట్టింది. దిల్లీకి చెందిన సుస్మిత జులై 13న తన భర్త కరణ్‌దేవ్(36)కు కరెంట్ షాక్ తగిలిందని ఆసుపత్రికి తీసుకొచ్చింది. అతడిని పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు- ధ్రువీకరించారు. ఆమె చెప్పినట్టు-గా దీన్ని ఓ ప్రమాదమని నమ్మిన కరణ్ కుటు-ంబసభ్యులు పోస్ట్‌మార్టం అవసరం లేదని చెప్పారు. కానీ, ఈ కేసులో సుస్మిత, మృతుడి బంధువు రాహుల్ తీరుపై అనుమానం వచ్చిన పోలీసులు మృతదేహాన్ని శవపరీక్షకు తరలించారు. అటు- కరణ్ సోదరుడికి కూడా అనుమానం వచ్చి సుస్మిత ఇన్‌స్టా చాటింగ్‌ను పరిశీలించాడు. అందులో ఆమె రాహుల్‌తో మర్డర్ ఎ÷-లాన్ గురించి చర్చించినట్లు- గుర్తించిన అతడు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాడు. దీంతో సుస్మిత, రాహుల్ మధ్య సంబంధం బయటపడటంతో పాటు- కరణ్‌ది సహజమరణం కాదని, హత్య అని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. కరణ్ అడ్డు తొలగించుకునేందుకు తొలుత నిందితులు భోజనంలో నిద్ర మాత్రలు ఇచ్చారు. తర్వాత అతడు స్పృహ కోల్పోయే వరకు ఎదురుచూశారు. మోతాదుకు మించి నిద్ర మాత్రలు వేసుకుంటే.. ఎంతసేపటిలో మరణం సంభవిస్తుందో కూడా వారు నెట్‌లో వెతికారు. ఆ మాత్రలు తీసుకున్నా కరణ్ ఊపిరి ఆగకపోవడంతో.. ప్రమాదంగా చిత్రీకరించేందుకు కరెంట్ షాక్ ఇచ్చారు. చాటింగ్ ద్వారా వెల్లడైన ఈ వివరాల ఆధారంగా పోలీసులు నిందితులను కస్టడీలోకి తీసుకున్నారు. దర్యాప్తులో ఆమె నేరాన్ని అంగీకరించినట్లు- పోలీసులు తెలిపారు. కరణ్ తనను డబ్బు కోసం వేధించేవాడని, దాంతో తాను తీవ్ర మనోవేదనకు గురయ్యానని ఆమె వెల్లడించింది. ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# శ్రీ నారాయణ హై స్కూల్ లో - ఘనంగా బోనాల పండుగ





గణపురం, జూలై 19 తరంగాలు: గణపురం మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శవాణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో శ్రీ నారాయణ హై స్కూల్ లో శనివారం ఘనంగా ముందస్తు బోనాల పండుగను నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల అధినేత నాగనబోయిన రవి మాట్లాడుతూ: ఈ తరహా సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల అవగాహన పెంచి వారి వ్యక్తిత్వ వికాసానికి దోహద పడతాయని పేర్కొన్నారు. ఈ విజయవంతమైన వేడుకలను మరపురాని స్మృతులుగా మార్చిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ,ప్రిన్సిపాల్ పోతుగంటి శశిధరచారి, అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ స్వప్న చారి, ఓవరాల్ ఇంచార్జ్ కె. స్వామి, కల్చరల్ యాక్టివిటీ ఇంచార్జ్‌లు ఏ ఉపేంద్ర, కె. స్రవంతి, వి. దీప్తి, ఆర్. రమ, జి రాధిక ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, పిఈటిమాస్టర్లు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

- రోడ్లన్నీ జలమయంతో వాహనాదారుల ఇక్కట్లు
- నైతురి ప్రభావంతో భారీ వర్షాలకు అవకాశం



హైదరాబాద్,జూలై19 హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులు జలమయం అయ్యాయి. జవహర్‌నగర్‌లో రోడ్లపై భారీగా వరద ప్రవహిస్తోంది. శ్రీవేంకటేశ్వర కాలనీని వరద నీరు ముంచెత్తింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో మరోసారి కుండపోతగా వర్షం కురిసింది. జీడిమెట్ల, కొంపల్లి, సుచిత్ర, బాలానగర్, బోయినపల్లి, ఆల్వాల్, మల్కాజ్‌గిరి, మౌలాలి, బేగంపేట్, మలక్‌పేట్, చార్మినార్, ముషీరాబాద్, అబిడ్స్, కోటి, హిమాయత్ నగర్, కాచిగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, అమీర్ పేట్, అశోక్ నగర్, సికింద్రాబాద్, ఉప్పల్, ముషీరాబాద్, బంజారాహిల్స్, ఓయూ, తార్నాక, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కొత్తపేట, హయత్ నగర్, వనస్థలిపురం, ఎల్‌బీ నగర్, దిల్‌సుఖ్‌నగర్, చంపాపేట, సరూర్‌నగర్, గాజుల రామారం, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, మియాపూర్, లింగంపల్లి, బాచుపల్లి, హఫీజ్‌పేట్, ఈసీఐఎల్, కప్రా, నేరేడ్‌మెట్, విద్యానగర్, నల్లకుంట తదితర ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. తీవ్ర వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే -టైమ్ కావడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నారు. రానున్న రెండు గంటల్లో నగరంలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసే అవకాశముందని ఏఐఃఈ పేర్కొంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకురాకూడదని.. ముఖ్యంగా వరదనీటితో నిండిన ప్రాంతాల్లో తిరగకూడదని హెచ్చరించింది. వర్షాల కారణంగా ఏమైన సమస్యలు తలెత్తితే వెంటనే 040-29555500, 9000113667 టోల్ ఫ్రీ నెంబర్లు కాల్ చేయాలని సూచించింది.

### అక్రమ సంబంధంతో భర్తను కడతేర్చిన భార్య

న్యూఢిల్లీ,జూలై19 ఇష్టంలేని పెళ్లిళ్లు, అక్రమ సంబంధాలు, అత్తింటిలో వేధింపులు వంటి కారణాలతో భార్యలు భర్తలను అడ్డు తొలిగించుకుంటున్న ఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి. తాజాగా దిల్లీలో ఇలాంటి హత్యే ఒకటి జరిగింది. మృతుడి కజిన్‌తో కలిసి నిందితురాలు ఈ దారుణానికి ఒడిగట్టింది. దిల్లీకి చెందిన సుస్మిత జులై 13న తన భర్త కరణ్‌దేవ్(36)కు కరెంట్ షాక్ తగిలిందని ఆసుపత్రికి తీసుకొచ్చింది. అతడిని పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు- ధ్రువీకరించారు. ఆమె చెప్పినట్టు-గా దీన్ని ఓ ప్రమాదమని నమ్మిన కరణ్ కుటు-ంబసభ్యులు పోస్ట్‌మార్టం అవసరం లేదని చెప్పారు. కానీ, ఈ కేసులో సుస్మిత, మృతుడి బంధువు రాహుల్ తీరుపై అనుమానం వచ్చిన పోలీసులు మృతదేహాన్ని శవపరీక్షకు తరలించారు. అటు- కరణ్ సోదరుడికి కూడా అనుమానం వచ్చి సుస్మిత ఇన్‌స్టా చాటింగ్‌ను పరిశీలించాడు. అందులో ఆమె రాహుల్‌తో మర్డర్ ఎ÷-లాన్ గురించి చర్చించినట్లు- గుర్తించిన అతడు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాడు. దీంతో సుస్మిత, రాహుల్ మధ్య సంబంధం బయటపడటంతో పాటు- కరణ్‌ది సహజమరణం కాదని, హత్య అని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు.




# మళ్లీ 25,000 దిగువకు నిఫ్టీ

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు వారాంతం ట్రేడింగ్‌లో భారీగా నష్టపోయాయి. సెన్సెక్స్ 501.51 పాయింట్లు క్షీణిం చి 81,757.73 వద్దకు జారుకుంది. నిఫ్టీ 143.05 పాయింట్లు కోల్పోయి నెల రోజుల కనిష్ఠ స్థాయి 24,968.40 వద్ద ముగిసింది. ఈక్విటీ వర్గాల సంపదగా భావించే బీఎసఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ దాదాపు రూ.3 లక్షల కోట్లు తగ్గి రూ.458.37 లక్షల కోట్లకు జారుకుంది. నిరాశాజనక త్రైమాసిక ఆర్థిక ఫలితాలు, విదేశీ సంస్థాగత పెట్టుబడుల ఉపసంహరణ నేపథ్యంలో ఇన్వెస్టర్లు బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాలకు పాల్పడటం ఇందుకు కారణమైంది. సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో 22 నష్టపోయాయి.



# స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు..

బంగారం (%స్రశీశ్రీఎ%) ధర మళ్లీ క్రమంగా పెరుగుతోంది. లక్ష రూపాయలకు దగ్గరల్లో ట్రేడ్ అవుతోంది. గత వారంలో 98 వేలకు దగ్గర్లో ఉన్న పది గ్రాముల బంగారం ప్రస్తుతం తిరిగి లక్ష రూపాయలు చేరువ అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (జులై 19న) ఉదయం 6.30 గంటల సమయానికి పలు నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..
బంగారం ధర మళ్లీ క్రమంగా పెరుగుతోంది. లక్ష రూపాయలకు దగ్గరల్లో ట్రేడ్ అవుతోంది. గత వారంలో 98 వేలకు దగ్గర్లో ఉన్న పది గ్రాముల బంగారం ప్రస్తుతం తిరిగి లక్ష రూపాయలు చేరువ అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (జులై 19న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 99, 390కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 91, 110కి చేరింది.
ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 99, 530కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 91, 260కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 99, 390కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 91, 110కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే వంద మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.
దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)
హైదరాబాద్‌లో రూ. 99, 390, రూ. 91, 110 విజయవాడలో రూ. 99, 390, రూ. 91, 110ఢిల్లీలో రూ. 99, 530, రూ. 91, 260
ముంబైలో రూ. 99, 390, రూ. 91, 110
వడోదరలో రూ. 99, 430, రూ. 91, 160
కోల్‌కతాలో రూ. 99, 390, రూ. 91, 110చెన్నైలో రూ. 99, 390, రూ. 91, 110
బెంగళూరులో రూ. 99, 390, రూ. 91,
కేరళలో రూ. 99, 390, రూ. 91, 110
పుణెలో రూ. 99, 390, రూ. 91, 110




ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)
హైదరాబాద్‌లో రూ. 1, 23, 800
విజయవాడలో రూ. 1, 23, 800
ఢిల్లీలో రూ. 1, 13, 800
చెన్నైలో రూ. 1, 23, 800
కోల్‌కతాలో రూ. 1, 13, 800
కేరళలో రూ. 1, 23, 800
ముంబైలో రూ. 1, 13, 800
బెంగళూరులో రూ. 1, 13, 800
వడోదరలో రూ. 1, 13, 800
అహ్మదాబాద్‌లో రూ. 1, 13, 800

# ఎస్‌బీఐకి వరల్డ్ బెస్ట్ కన్స్యూమర్ బ్యాంక్ అవార్డు




న్యూఢిల్లీ: దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ).. 2025 సంవత్సరానికి గాను గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ నుంచి ప్రపంచంలోనే అత్యుత్తమ కన్స్యూమర్ బ్యాంక్ అవార్డును గెలుచుకుంది. ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్స్, బ్యాంకర్స్, విశ్లేషకుల నుంచి సేకరించిన వివరాలను మదింపు చేయటంతో పాటు సమగ్ర పరిశోధన, విశ్లేషణ ఆధారంగా ఎస్‌బీఐని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు గ్లోబల్ ఫైనాన్స్ వెల్లడించింది. కాగా బ్యాంక్ అభివృద్ధి వ్యూహానికి ఖాతాదారుల అనుభూతి మూలస్తంభమని ఎస్‌బీఐ చైర్మన్ సీ. శ్రీనివాసులు శెట్టి ఈ సందర్భంగా అన్నారు. ఖాతాదారులకు మరింత చేరువయ్యేందుకు ఎప్పటికప్పుడు కొత్త చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఈ అవార్డు ఖాతాదారుల సేవలకు తమను మరింత కట్టుబడి ఉండేలా చేస్తుందన్నారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాల సందర్భంగా ఈ ఏడాది అక్టోబరు 18న అమెరికాలోని వాషింగ్టన్‌లో జరిగే కార్యక్రమంలో ఎస్‌బీఐ చైర్మన్ శెట్టి ఈ అవార్డును అందుకోనున్నారు.

# ఈ పండ్లను మీరు ప్పుడైనా చూశారా..?



ప్రకృతి మనకు అందించిన అనేక రకాల పండ్లలో అవకాడో కూడా ఒకటి. ఇది మనకు ఎక్కువగా సూపర్ మార్కెట్‌లలో లభిస్తుంది. ధర చాలా ఎక్కువగా ఉంటుంది. కనుక చాలా మంది దీని వైపు కూడా చూడరు. అయితే ఇది అందించే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే మాత్రం కచ్చితంగా ఈ పండును తినకుండా ఉండలేరు. ఎన్నో పోషకాలు ఈ పండ్లలో ఉంటాయి. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు అవకాడో పండ్లలో ఉంటాయి. 100 గ్రాముల అవకాడోలను తింటే సుమారుగా 160 క్యాలరీల శక్తి లభిస్తుంది.
ఆరోగ్యకరమైన కొవ్వులు 15 గ్రాములు, పిండి పదార్థాలు 8 గ్రాములు, ప్రోటీన్లు 2 గ్రాములు, ఫైబర్ 7 గ్రాములు ఉంటాయి. విటమిన్లు కె, బి9, సి, బి6, ఇ, బి5, బి2, బి3లతోపాటు పొటాషియం, కాపర్, మెగ్నిషియం, మాంగనీస్, ఫాస్ఫరస్ వంటి మినరల్స్ కూడా ఈ పండ్లలో సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల వీటిని పోషకాలకు నెలవుగా చెప్పవచ్చు. ఈ పండ్లను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయి.

### గుండె ఆరోగ్యానికి..

అవకాడోలలో మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. ఇవి శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను, ట్రై గ్లిజరైడ్స్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తాయి. ఈ పండ్లలో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరిచి బీపీని నియంత్రణలో ఉంచుతుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. గుండె పోటు రాకుండా రక్షిస్తాయి. రక్త నాళాలు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతాయి. అవకాడో పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. మలబద్ధకం సమస్య ఉన్నవారు రోజూ అవకాడో పండ్లను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ పండ్లు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అందువల్ల వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది.

### బరువు తగ్గేందుకు..


అవకాడో పండ్లను తినడం వల్ల ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ అధికంగా లభించి కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆకలి నియంత్రణలో ఉంటుంది. ఫలితంగా ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు ఉన్నవారు అవకాడో పండ్లను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది.

# మండే స్టాక్ మార్కెట్ ఎలా ఉండబోతుంది..




### ఇటీవలి మార్కెట్ ట్రెండ్‌లు

గత వారం మొదట్లో భారత స్టాక్ మార్కెట్ అస్థిరతతో కూడిన ప్రదర్శనను కనబరిచింది. తర్వాత మే 15న బలం చూపించి, సెన్సెక్స్ 1,200 పాయింట్ల లాభంతో 82,530కి, నిఫ్టీ 395 పాయింట్ల లాభంతో 25,062కి చేరింది. కానీ మే 16న మళ్లీ మార్కెట్ నష్టాలను చవిచూసింది. సెన్సెక్స్ 200 పాయింట్ల క్షీణతతో 82,300 స్థాయికి చేరుకుంది. ఈ అస్థిరత నేపథ్యంలో మే 19న మార్కెట్ ధోరణిని అంచనా వేయడం సవాలని నిపుణులు చెబుతున్నారు.




### ప్రధాన సూచీలు

బ్యాంకింగ్, ఐటీ, ఎఫ్ఎంసీజీ సెక్టార్లు భారత స్టాక్ మార్కెట్‌ను నడిపిస్తాయి. మే 19కి సంబంధించి బ్యాంకింగ్ సెక్టార్‌పై ఒత్తిడి ఉంటే, నిఫ్టీ సూచిక కూడా నెగిటివ్ ధోరణిని చూపవచ్చు. అయితే, ఐటీ, ఫార్మా సెక్టార్లు గతంలో అస్థిర మార్కెట్లలో స్థిరత్వాన్ని చూపించాయి, కాబట్టి ఈ సెక్టార్లలోని బ్లూ చిప్ కంపెనీలు మార్కెట్‌ను సపోర్ట్ చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఎఫ్ఎంసీజీ సెక్టార్ సాధారణంగా డిఫెన్సివ్‌గా పరిగణించబడుతుంది. మార్కెట్ అస్థిరత సమయంలో ఇన్వెస్టర్లు ఈ స్టాక్‌ల వైపు మొగ్గు చూపుతారు. అదేవిధంగా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎనర్జీ సెక్టార్లు ప్రభుత్వ విధానాలు, గ్లోబల్ క్రూడ్ ఆయిల్ ధరలపై ఆధారపడి ఉంటాయి. క్రూడ్ ఆయిల్ ధరలు స్థిరంగా ఉంటే, ఈ సెక్టార్లు సానుకూల ధోరణిని చూపవచ్చు.

### టెక్నికల్ విశ్లేషణ

టెక్నికల్ అనలిస్టులు మార్కెట్ ట్రెండ్‌లను అంచనా వేయడానికి సపోర్ట్, రెసిస్టెన్స్ లెవెల్స్‌ను పరిశీలిస్తారు. నిఫ్టీ సూచిక 24,500 స్థాయి వద్ద సపోర్ట్ లెవెల్‌ను కలిగి ఉందని, 25,200 స్థాయి రెసిస్టెన్స్ లెవెల్‌గా ఉందని గత వారం ట్రెండ్‌లు సూచిస్తున్నాయి. మే 19న నిఫ్టీ ఈ సపోర్ట్ లెవెల్‌ను బ్రేక్ చేస్తే, నెగిటివ్ ధోరణి బలపడవచ్చు. అయితే, 25,000 స్థాయి వద్ద స్థిరంగా ఉంటే, పాజిటివ్ సెంటిమెంట్ కొనసాగవచ్చు. సెన్సెక్స్ కోసం, 82,000 సపోర్ట్ లెవెల్, 83,000 రెసిస్టెన్స్ లెవెల్‌గా పరిగణించవచ్చు.
గమనిక: నిపుణులు ఇచ్చిన సమాచారం మాత్రమే ఆంధ్రజ్యోతి అందించడం జరిగింది. ఇలాగే తప్పకుండా భారత్ స్టాక్ మార్కెట్ తీరు ఉంటుందని మాత్రం కాదు. స్టాక్ మార్కెట్ పరిస్థితులు ఎప్పటికప్పుడు మారుతుంటాయనేది దృష్టిలో ఉంచుకోవాలి.